Estd. 1938
ఆంధ్రప్రభ
Andhraprabha · Journalism first!
ఆంధ్రప్రదేశ్
స్మార్ట్ ఎడిషన్
Evening 4 pm
39
శనివారం
04-04-2026



STATE | PAGE 05

**ప్రేమకు ఓకే.. పెళ్లికి నో!**

**ఐదేండ్లపాటు కలిసితిరిగన జంట**
- చివరిలో పెళ్లికి నోచెప్పిన అబ్బాయి
- ఇది మోసం కిందకు రాదన్న హైకోర్టు
- వాగ్దానభంగమే తప్ప చీటింగ్ కాదని తీర్పు



NATION | PAGE 05

**వార్నింగ్‌తో సరిపెడదాం!**

**చిన్న తప్పులకు శిక్ష మినహాయింపు**
- పార్లమెంట్‌లో పబ్లిక్ ట్రస్ట్ బిల్లుకు గ్రీన్ సిగ్నల్
- ఐదు కోట్ల పెండింగ్ కేసులకు మోక్షం
- చిన్న చిన్న తగదాలకు పోలీస్ స్టేషన్‌లోనే పరిష్కారం



NATION | PAGE 03

**ఆర్మీలో చేరండి!**

**యువతకు భారత సైన్యం పిలుపు**
- దరఖాస్తులకు ఈ నెల 10 వరకు చాన్స్
- ఆన్‌లైన్‌లోనే నమోదు ప్రక్రియ
- ఎలాంటి అక్రమాలకు తావులేదన్న అధికారులు



# రాజధాని.. స్పీడప్

## నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- అధికారులకు, కాంట్రాక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఇప్పటి వరకు జరిగిన పనులపై సమీక్ష
- వివిధ దశల్లో ఉన్న ₹57,821 కోట్ల విలువైన పనులు
- నెలవారీ ప్రణాళికలు రెడీ చేయాలని అధికారులకు సూచన
- నిర్మాణాల పురోగతిపై ఆరాతీసిన ముఖ్యమంత్రి

2

అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం రాజధాని నిర్మాణ పనులపై మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. - అమరావతి, ఆంధ్రప్రభ

స్పెషల్ స్టోరీ

కిలోల కొద్దీ బంగారు ఆభరణాలు ధరించి, సోషల్ మీడియాలో గోల్డ్ మెన్‌గా గుర్తింపు పొందిన వారిపై ఆదాయపు పన్ను శాఖ కొరడా ఝుళిపిస్తోంది. తాజాగా గచ్చిబౌలికి చెందిన యాదగిరి చిన్న గౌడ్ అలియాస్ దర్గా చిన్న పహిల్వాన్ నివాసంలో ఐటీ అధికారులు జరిపిన తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. సోషల్ మీడియా ప్రొఫైలింగ్ ఆధారంగా జరిగిన ఈ దాడుల్లో సుమారు ఒక కోటి రూపాయల విలువైన బంగారాన్ని అధికారులు గుర్తించారు. ఈ కేసు కేవలం బంగారం స్వాధీనం చేసుకోవడానికే పరిమితం కాలేదు. ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025లోని సెక్షన్ 247కింద దేశంలోనే జారీ చేసిన మొదటి వారెంట్ ఇదే కావడం గమనార్హం. కాగా, ఐటీ శాఖ రాడార్‌లో చిక్కుకున్న మూడో గోల్డ్ మెన్ చిన్న పహిల్వాన్. కాగా, అంతకుముందు కొండ విజయ్‌కుమార్ వద్ద లెక్కల్లో లేని బంగారాన్ని సీజ్ చేశారు. సూర్య భాయ్ అనే వ్యక్తి హడావుడి చూసి అధికారులు దాడులు చేయగా, ఆయన ధరించిన ఆభరణాల్లో ఎక్కువ భాగం రోల్డ్ గోల్డ్‌గా తేలింది. టీవీ ఇంటర్వ్యూలు, యూట్యూబ్ వీడియోలు, సోషల్ మీడియా రీల్స్‌ను నిశితంగా పరిశీలిస్తున్న ఐటీ విభాగం.. వ్యక్తుల జీవనశైలికి, వారు చెల్లిస్తున్న పన్నులకు పొంతనలేకపోతే వెంటనే దాడులకు సిద్ధమవుతోంది.

- సెంట్రల్ డెస్క్, ఆంధ్రప్రభ



● ఐటీ రాడార్‌లో గోల్డ్‌మెన్..

# బంగారు.. బాబులు!

4

## ఇన్‌స్టా, యూట్యూబ్‌లపై ఐటీ నజర్

- సోషల్‌మీడియా మోజుతో ఆభరణాలతో షో
- వీడియోలు, ఇంటర్వ్యూలను పరిశీలిస్తున్న అధికారులు
- వేటాడుతున్న ఆదాయపు పన్ను శాఖ.. బంగారుబాబుల గుండెల్లో ఐటీ రైళ్లు
- చోటా పహిల్వాన్ నగలు సీజ్.. 700 గ్రాములకు చూపించని ఆధారాలు
- అంతకుముందు కొండా, సూర్యభాయ్‌కి ఝలక్
- ఆధారాలు అందజేస్తానన్న కొండా విజయ్‌కుమార్



# ఈగిల్.. డౌన్!

## అమెరికాకు ఇరాన్ షాక్

- ఒకే రోజు రెండు జెట్స్, హెలికాప్టర్ కూల్చివేత
- ఇద్దరు పైలెట్స్ సేఫ్..
- మరొకరు గల్లంతు
- ఆ పైలెట్ ఆచూకి చెబితే భారీ నజరానా ప్రకటించిన ఇరాన్
- ఇరాన్ భూభాగంలో చిక్కుకున్న పైలెట్
- రక్షించేందుకు రంగంలోకి దిగిన అమెరికా

5

అధునాతన వైమానిక దళంలో ప్రపంచాన్ని భయ పెడుతున్న అమెరికాకు ఇరాన్ షాక్ ఇచ్చింది.. తమ భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన రెండు జెట్స్, ఒక హెలికాప్టర్‌ను కూల్చివేసింది. అమెరికా, ఇజ్రాయెల్ తమపై వేల సార్లు బాంబులు వర్షం కురిపించినా తమ సైనిక శక్తి బలం ఎంత మాత్రం తగ్గలేదని ఈ కూల్చివేతలతో ఇరాన్ ప్రపంచానికి చాటింది.

- సెంట్రల్ డెస్క్, ఆంధ్రప్రభ

# భూగర్భంలో.. జల సంక్షోభం

- ముంచుకొస్తున్న నీటి గండం
- నీటి కాలుష్యంతో పొంచి ఉన్న ముప్పు
- నిబంధనలకు పాతర
- విచ్చలవిడిగా అక్రమ బోర్ల తవ్వకాలు
- బోర్ల ఏర్పాటుపై నిషేధం ఉన్నా కాగితాలకే పరిమితం

**పాతాళానికి పల్నాడు జలాలు**

3

స్పెషల్ స్టోరీ



పూర్తిగా వేసవి ప్రవేశించకుండానే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏడాది వర్షాలు కూడా తక్కువగానే ఉంటాయని వాతావరణ శాఖ సూచించింది. ఈ దిశలో పల్నాడు జిల్లాలో ఏకైక ప్రత్యామ్నాయంగా ఉన్న భూగర్భజలాల పరిస్థితి ప్రస్తుతం సంక్షోభ దశలోకి వెళ్లే ప్రమాదం ఉంది. నీటి స్థాయి పడిపోవడం మాత్రమే కాదు, నాణ్యత కూడా క్షీణిస్తోంది.

పల్నాడుబ్యూరో, ఆంధ్రప్రభ

# అమరావతి.. స్పెషల్!

- పిన్‌కోడ్ మారుతోంది
- అమరావతికి కేంద్రం మరో వరం
- త్వరలో ఏపీ రాజధానికి ప్రత్యేక పిన్ కోడ్
- వివరాలు వెల్లడించిన తపాలా శాఖ
- అమరావతిలో జనరల్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం

3

# బాదంపాలు కలుషితం

- 80 మంది భక్తులకు అస్వస్థత
- కొండమ్మతల్లి ఉత్సవాల్లో అపశ్రుతి
- చికిత్సకోసం హాస్పిటల్‌కు తరలింపు
- శ్రీకాకుళం జిల్లా సింగుపురంలో ఘటన

3



ఆంధ్రప్రభ వాట్సాప్ చానల్
న్యూస్ కోసం.. స్కాన్ చేయండి
వార్తలన్నీ పూర్తిగా ఉచితం
epaper.prabhanews.com
ANDHRA PRABHA
ఆంధ్రప్రభ WEB